తొలి 'ప్రజావాణి'కి అర్జీల వెల్లువ

ఎర్రుపాలెం : ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

తిరుమలాయపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ఖమ్మం జిల్లాలోని మండల తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో సోమవారం ప్రారంభమైన 'ప్రజావాణి' కార్యక్రమానికి అర్జీలు వెల్లువెత్తాయి. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందించేందుకు ప్రజలు పోటెత్తారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక నుంచి ప్రతి సోమవారం ఆయా తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించి వినతిపత్రాలు స్వీకరించనున్నారు. ఆయా కార్యాలయాల్లో ప్రజల సౌకర్యార్థం టెంట్లు, తాగునీటి వసతి కల్పించారు. భారీగా తరలివచ్చిన ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. నిబంధనల మేరకు సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించనున్నట్లు అధికారులు తెలిపారు.

– నెట్‌వర్క్

సత్తుపల్లి : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు

చింతకానిలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

మానవ మనుగడకు చెట్లే ఆధారం

'స్వచ్ఛదనం-పచ్చదనం' ప్రారంభంలో వక్తలు

మానవ మనుగడకు చెట్లే ఆధారమని, విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యులు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమం సోమవారం జిల్లావ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమైంది. తొలిరోజు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మానవహారాలు చేపట్టారు. మురికికాలువల్లో పూడిక తీయటం, పిచ్చిమొక్కలు తొలగించడం వంటి పనులు చేశారు.

– నెట్‌వర్క్

కార్యక్రమానికి హాజరైన ఖమ్మంరూరల్ ఎంపీపీ ఉమ

మధిర : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లత

తిరుమలాయపాలెం : ర్యాలీలో పాల్గొన్న డీఏవో విజయనిర్మల

కారేపల్లి : సూర్యతండాలో విద్యార్థులకు బహుమతుల అందజేత

కూసుమంచి : నవోదయలో పాల్గొన్న స్పెషలాఫీసర్ శ్రీలత, ఎంపీపీ శ్రీనివాస్

రఘునాథపాలెం 2వ డివిజన్‌లో స్వచ్ఛదనం – పచ్చదనం

53వ డివిజన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య

25వ డివిజన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ

సత్తుపల్లిటౌన్ : పట్టణంలో ర్యాలీ

వేంసూరు : భీమవరం పాఠశాలలో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

కారేపల్లి : జుమల్లాయిగూడెంలో ర్యాలీ

ఐదేండ్లలో అద్భుత ప్రగతి సాధించాం

వీడ్కోలు సమావేశాల్లో జడ్పీటీసీలు, ఎంపీటీసీలు

ఖమ్మంరూరల్ : సన్మానం పొందిన ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు

ఖమ్మంరూరల్/ తిరుమలాయపాలెం/ ఎర్రుపాలెం/ పెనుబల్లి, ఆగస్టు 5 : గత ఐదేండ్లుగా తమ పాలనకు సహకరించిన అధికారులు, ఉద్యోగులు, అన్నివర్గాల ప్రజలకు జిల్లాలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం జరిగిన ఆయా వీడ్కోలు సభల్లో వారు మాట్లాడారు. ఎంపీపీ బెల్లం ఉమ, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి చేరవేయడం సంతోషంగా ఉందన్నారు. ఎంపీడీవో ఎస్.కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీవో రాజారావు, వైస్ ఎంపీపీ దర్గయ్య, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు. తిరుమలాయపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఎంపీపీ బోడ మంగీలాల్‌తోపాటు 17 మంది ఎంపీటీసీలను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు, తంబూరి దయాకర్‌రెడ్డి, రామసహాయం నరేశ్‌రెడ్డి, శివరామకృష్ణ, వైస్ ఎంపీపీ వంశీకృష్ణ, తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో శిలార్, ఏవో సీతరామరెడ్డి పాల్గొన్నారు. ఎర్రుపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీషను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నె ఉషాశారద, ఎంపీడీవో సురేందర్, ఎంఈవో ప్రభాకర్, మండల నాయకులు కంచర్ల వెంకటనర్సయ్య, కడియం శ్రీనివాసరావు, ఎస్‌కే ఇస్మాయిల్, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. పెనుబల్లి ఎంపీపీ లక్కినేని అలైఖ్య మాట్లాడుతూ ప్రజాసేవ ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. జడ్పీటీసీ మోహన్‌రావు, కనగాల వెంకట్రావు, ప్రసాద్, అశోక్‌కుమార్, తావునాయక్, శ్రీదేవి, మంగమ్మ, చెన్నారావు, పోతురాజు పాల్గొన్నారు.

ఖమ్మం ప్రతిష్టను మరింత పెంచాలి

కేఎంసీ కౌన్సిల్ సమావేశంలో మంత్రి తుమ్మల

ఖమ్మం, ఆగస్టు 5: ఖమ్మం ప్రతిష్టను మరింత పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. భవిష్యత్ ఖమ్మం నిర్మాణం కోసం కార్పొరేషన్ అధికారులు, కార్పొరేటర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఖమ్మంలోని కేఎంసీ కార్యాలయంలో మేయర్ నీరజ అధ్యక్షతన సోమవారం జరిగిన కేఎంసీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం సీజన్ కొనసాగుతున్నందున వ్యాధుల నివారణపై దృష్టిపెట్టాలని సూచించారు. మొత్తం 11 అజెండా అంశాలపై సమావేశంలో చర్చించారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా, కమిషనర్ అభిషేక్, అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి

వైరాటౌన్, ఆగస్టు 5: ఈ నెల 15న వైరాలో జరుగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనకు సంబంధించి తుళ్లూరి కోటేశ్వరరావు పామాయిల్ తోట సమీపంలో ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్, దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల అధికారులకు ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను వివరించారు.

12 నుంచి వార్షికోత్సవాలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 5: ఈ నెల 12 నుంచి 31 వరకు తమ సంఘం 89వ వార్షికోత్సవాలను నిర్వహించనున్నట్లు ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఇటికాల రామకృష్ణ తెలిపారు. స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో సోమవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

రూరల్ ఏవోగా ఉమానగేష్

ఖమ్మం రూరల్, ఆగస్టు 5 : మండల వ్యవసాయశాఖ అధికారిగా ఉమా నగేష్ నియామకమయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన వ్యవసాయశాఖ అధికారుల బదిలీ ప్రక్రియ జరిగింది. అందులో భాగంగానే జిల్లా డీఏవో కార్యాలయంలో ఏవో టెక్నికల్ అధికారిగా పనిచేస్తున్న నగేష్ ఖమ్మం రూరల్ మండలానికి బదిలీ అయ్యారు. ఇంతకాలం మండల వ్యవసాయశాఖ అధికారిగా పనిచేసిన నాగేశ్వరరావు ఖమ్మం నగర కేంద్రంలో భూసార పరీక్షా కేంద్రం ఏవోగా బదిలీపై వెళ్లారు.

కూసుమంచి సీఐగా సంజీవ్

కూసుమంచి, ఆగస్టు 5 : కూసుమంచి సీఐగా తొర్రూర్ సర్కిల్‌లో పని చేస్తున్న టీ.సంజీవ్‌ను నియమిస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న బీ.జనార్దన్‌ను ఐజీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల తరువాత జరిగిన బదిలీల్లో జనార్దన్ కూసుమంచికి బదిలీపై వచ్చారు.

కూసుమంచి ఎస్ఐగా నాగరాజు

కూసుమంచి,ఆగస్టు 5 : కూసుమంచి ఎస్ఐగా వరంగల్ కమిషనరేట్ నుంచి జుబ్బూరి నాగరాజును నియమిస్తూ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న అన్నం కిరణ్ కుమార్‌ను టాస్క్‌ఫోర్సు ఖమ్మంకు బదిలీ చేశారు.

జడ్పీ సీఈవో వినోద్ బదిలీ

మామిళ్లగూడెం, ఆగస్టు 5: జడ్పీ సీఈవో వినోద్‌ను రాజన్న సిరిసిల్ల జడ్పీ సీఈవోగా బదిలీ చేస్తూ పంచాయతీ రాజ్ కార్యదర్శి లోకేశ్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఖమ్మం జడ్పీ తదుపరి సీఈవోగా ఎవరినీ నియమించలేదు. అయితే ఎన్నికల సమయంలో జరిగిన బదిలీల్లో ఖమ్మం జడ్పీ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన వినోద్.. జడ్పీ పాలకమండలి పదవీకాలం సమయంలోనే బదిలీ కావడం గమనార్హం. అయితే ఖమ్మం జడ్పీకి నూతన సీఈవోని నియమిస్తారా? లేక డిప్యూటీ సీఈవోకి అదనపు బాధ్యతలు అప్పగిస్తారా? అనే విషయం మరో రెండు రోజుల్లో తేలనుంది.

ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి

మామిళ్లగూడెం, ఆగస్టు 5: ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం వెలుగుచూసింది. త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం సారథీనగర్ ప్రాంతానికి చెందిన ఎర్రబోయిన రామనాథం(68) ఆదివారం చర్చికి వెళ్లి నడుచుకుంటూ ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో సారథినగర్ దగ్గర రోడ్డు దాటుతున్నాడు. ఆ సమయంలో ఓ ద్విచక్రవాహనం వేగంగా వచ్చి రామనాథాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామనాథం కిందపడిపోవడంతో అతడి తలకు గాయమైంది. స్థానికులు గుర్తించి కుంటుంబ సభ్యులకు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న రామనాథం.. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి కుమారుడు అప్పారావు ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాపటపల్లి కార్యదర్శికి షోకాజ్ నోటీసు

రఘునాథపాలెం, ఆగస్టు 5: అవినీతి ఆరోపణల నేపథ్యంలో మండలంలోని పాపటపల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటరమణకు జిల్లా పంచాయతీ అధికారులు షోకాజ్ నోటీసు జారీచేశారు. వెంకటరమణపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎంపీవో శ్రీనివాసరెడ్డి ఇటీవల గ్రామానికి వచ్చి విచారణ నిర్వహించారు. ఆ సమయంలో గ్రామానికి చెందిన పలువురు లిఖిత పూర్వకంగానూ ఫిర్యాదు చేశారు. దీనిపై ఎంపీవో ఇచ్చిన నివేదిక ప్రకారం డీపీవో తాజాగా షోకాజ్ నోటీసుకు ఆదేశించారు. అయితే వెంకటరమణకు గతంలోనూ రెండుసార్లు షోకాజ్ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్రగాయాలు

చింతకాని, ఆగస్టు 5 : విద్యుదాఘాతంతో ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌కు తీవ్రగాయాలైన ఘటన చింతకాని గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జల్లి రాము మిషన్ భగీరథలో ఆపరేటర్‌గా, ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. చింతకానిలో గ్రామీణ ఫీడర్ పరిధిలో ఓ ట్రాన్స్‌ఫార్మర్‌కు సోమవారం సమస్య తలెత్తడంతో విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఎల్‌సీ తీసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎల్‌సీ తీసుకున్న ట్రాన్స్‌ఫార్మర్ స్తంభం కాకుండా పొరపాటున సమీపంలో టౌన్‌ఫీడర్ అనుసంధాన ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. రాముకు కాళ్ళు చేతులు కాలిపోయాయి. రామును ఖమ్మంలోని ప్రైవేటు దవాఖానలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో రాగితీగలు అపహరణ

చింతకాని, ఆగస్టు 5 : మండలంలోని కొదుమూరు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో మూడు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆదివారం అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేశారు. 2 ట్రాన్స్‌ఫార్మర్లుగా ఉన్న రాగితీగను అపహరించారు. మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసినప్పటికీ అది తెరుచుకోకపోవడంతో అక్కడే వదిలి వెళ్లిపోయారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఘటనపై విద్యుత్‌శాఖ ఏఈ వెంకన్న పరిశీలించారు. రాగితీగలు అపహరణ ఘటనపై విద్యుత్‌శాఖ ఏఈ వెంకన్న చింతకాని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వైరానదిలో యువకుడి గల్లంతు

మధిర, ఆగస్టు 5 : మధిర పట్టణంలోని బంజారాకాలనీకు చెందిన అద్దంకి రవి(18) అనే యువకుడు వైరానదిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మధిర రైల్వేఓవర్‌బ్రిడ్జి వద్ద వైరానదిలో రవి ఈతకు వెళ్లి నీటమునిగాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం కోసం పోలీసులు, ఫైర్‌సిబ్బంది, గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. చీకటిపడేంత వరకు మృతదేహం లభ్యంకాకపోవడంతో సహాయక చర్యలు ఆపివేశారు.

వృత్తి శిక్షణ పొందిన మహిళలకు పరీక్షలు

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 5: సింగరేణి సేవాసమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంలో వృత్తి శిక్షణ కోర్సులను పూర్తి చేసిన మహిళలకు ఈ నెల 8న శిక్షణ పొందిన సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు కొత్తగూడెం ఏరియా మేనేజర్ ఎం.షాలెంరాజు సోమవారం తెలిపారు. ఈ పరీక్షల నందు ఉత్తీర్ణులైన వారికి ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు అందింస్తారని పేర్కొన్నారు.

కల్లూరు సీడీపీవోగా నిర్మలజ్యోతి

పెనుబల్లి, ఆగస్టు 5: కల్లూరు ప్రాజెక్టు సీడీపీవోగా నిర్మల జ్యోతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండల ప్రాజెక్టు నుంచి ఆమె బదిలీపై వచ్చారు. ఆమెను సూపర్‌వైజర్లు కలిసి అభినందనలు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

నగదు అందిస్తున్న రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

చింతకాని, ఆగస్టు 5 : మండల పరిధిలో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన నిరుపేద పురోహితుడు కుమార్ కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కురుగుంట్ల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు రూ.40 వేలు అందించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ దాన గుణం మహోన్నతమైనదని అన్నారు. ఎన్నో ఏళ్ళుగా గ్రామంలోని గుడిలో పౌరోహిత్యం చేసుకుంటున్న కుమార్ గత కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో అతడి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులంతా కలిసి సరుకులు, నగదు, నిత్యావసరాలు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శెట్టి సురేష్, శ్రీకాంత్, సతీష్, మోహన్‌రావు, పిన్నెల్లి శ్రీను, కన్నెబోయిన కుటుంబరావు, సీతారామయ్య, దేవరపల్లి గాంధీరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కోటి, సాయి, మధు, నాగేశ్వరరావు, అంజయ్య, యాదగిరి, హనుమంతు, నరసింహరావు, రవి పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం

బోనకల్లు, ఆగస్టు 5 : మండల పరిధిలోని నారాయణపురం సహకార సంఘం ఉపాధ్యక్షుడు కరివేద సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం నారాయణపురం గ్రామంలో డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. రుణమాఫీ పొందిన రైతులందరికీ డీసీసీబీ సహకారంతో తిరిగి రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. పెద్దబీరవల్లి సహకార సంఘం అధ్యక్షుడు చింతలచెరువు కోటేశ్వరరావు, సహకార సంఘాల సీఈవోలు పాల్గొన్నారు.

మండల పరిషత్ పాలకవర్గానికి సన్మానం

కారేపల్లి, ఆగస్టు 5: సింగరేణి మండల పరిషత్ పాలకవర్గ సభ్యులను సోమవారం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీలు పదవీ కాలం పూర్తి కావడంతో విరమణ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగసంఘాల నాయకులు పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

'స్కూల్ గ్రాంట్స్'పై ఆడిట్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 5: ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు విడుదల చేసిన స్కూల్ గ్రాంట్స్‌పై అధికారులు ఆడిట్ నిర్వహిస్తున్నారు. ఖమ్మంలోని డీఈవో కార్యాలయంలో ఫైనాన్షియల్ అకౌంట్స్ ఆఫీసర్ నుంచి వివరాలు సేకరించారు. ఇటీవల స్కూల్ గ్రాంట్స్ స్వాహా జరిగిన అంశంలో రికార్డులను పరిశీలించారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జిల్లాలోని 21 మండలాల్లోని పాఠశాలల ఆడిట్‌ను రెండు పాయింట్లుగా చేసి ప్రక్రియ నిర్వహించనున్నారు. రెండు ఆడిట్ బృందాలు జిల్లాకు రాగా ఒక్కో బృందంలో నలుగురు సభ్యులు ఉన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఖర్చులకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్ (యూసీ)లను పరిశీలించనున్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

వైరారూరల్, ఆగస్టు 5: అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో ఆయన ఆకస్మికంగా పర్యటించి అధికారులతో రివ్యూ నిర్వహించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు. 9న రిజర్వాయర్ కాలువల ఆధునీకరణకు పనులకు ఈ నెల 9న శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించినట్లు సమాచారం.

రైతులకు వెంటనే రుణాలు ఇవ్వండి

మధిర, ఆగస్టు 5 : రైతులకు వెంటనే రుణాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సూచించారు. సోమవారం మధిర క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు 13 వేల కోట్ల నిధులను రుణమాఫీ కింద విడుదల చేశామన్నారు. వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ మేస్త్రీకి రూ.60 వేలు సాయం

సత్తుపల్లి, ఆగస్టు 5: సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో ముఠా మేస్త్రీగా పనిచేస్తున్న కర్నాటి ధర్మా ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. సోమవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు, స్నేహితులు కలిసి రూ.60,500 సేకరించి మృతుడు సతీమణికి అందజేశారు. కార్యక్రమంలో సుబ్బారావు, చరపయ్య, బాలస్వామి, గడ్డం శ్రీను, ఆర్‌వీ.కుమార్, సుధాకర్, ఇజ్రాయిల్, బీఎస్.నారాయణ, పీవీ.రావు పాల్గొన్నారు.

ఖమ్మంలో మోస్తరు వర్షం

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 5: ఖమ్మం నగరంలో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. దాదాపు పదిరోజుల పొడి వాతావరణం అనంతరం ఎట్టకేలకు వరుణుడు కరుణించడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో నగరవాసులు ఉపశమనం పొందారు. సోమవారం సాయంత్రం వేళ కురిసిన వర్షానికి వివిధ కార్యాలయాలు, పాఠశాలల నుంచి ఇంటికి చేరుకునే ప్రజలు, విద్యార్థులు స్వల్ప ఇబ్బందులు పడ్డారు.

మండల పరిషత్‌లకు ప్రత్యేకాధికారులు

నియామక ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్

మామిళ్లగూడెం, ఆగస్టు 5 : జిల్లాలో మండల ప్రజా పరిషత్ పాలకమండళ్ల గడువు సోమవారంతో ముగియడంతో ఆయా మండల పరిషత్‌లకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిషత్‌లకు ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారులు కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మండలం	అధికారి పేరు	ప్రస్తుత హోదా
బోనకల్లు	విజయ్‌భాస్కర్‌రెడ్డి	కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్
చింతకాని	కె.చందనకుమార్	జిల్లా పౌరసరఫరాల అధికారి
ఏన్కూరు	ఆర్.సాయినాథ్	ఉప సంచాలకులు మైన్స్
కల్లూరు	పి.సునీత	మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్
కామేపల్లి	బి.శ్యాంప్రసాద్‌రాజు	డీడీ గ్రౌండ్ వాటర్
ఖమ్మం రూరల్	జి.జ్యోతి	జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి
కొణిజర్ల	కె.రామ్‌గోపాల్‌రెడ్డి	జిల్లా సంక్షేమాధికారి
కూసుమంచి	జి.శ్రీలత	డీఎం, సివిల్ సప్లయిస్
మధిర	ఏ.శ్రీనివాస్	సీపీవో
ముదిగొండ	ఎన్.విజయలక్ష్మి	డీడీ గిరిజన సంక్షేమ శాఖ
నేలకొండపల్లి	ఈ.సోమశేఖరశర్మ	డీఈవో
పెనుబల్లి	డి.శ్రీనివాసులు	ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్స్
రఘునాథపాలెం	మహమూద్	జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి
సత్తుపల్లి	టి.సునీల్‌రెడ్డి	జిల్లా యువజన, క్రీడాల అధికారి
సింగరేణి	కె.అజయ్‌కుమార్	జీఎం పరిశ్రమల శాఖ
తల్లాడ	జి.రాజనర్సయ్య	ఏడీ మత్స్యశాఖ
తిరుమలాయపాలెం	ఎం.విజయనిర్మల	జిల్లా వ్యవసాయాధికారి
వేంసూరు	హుస్సేన్	సహాయ ఆడిట్ అధికారి
వైరా	కె.సత్యనారాయణ	డీడీ ఎస్సీ అభివృద్ధి శాఖ
ఎర్రుపాలెం	బి.వేణుమనోహర్‌రావు	జిల్లా పశుగణాభివృద్ధి శాఖ అధికారి

నేడు జడ్పీ సమావేశం

మామిళ్లగూడెం, ఆగస్టు 5: జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సమావేశాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో వినోద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు తమ శాఖల నివేదికలతో హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశం మంగళవారం ఉదయం 10 గంటలకు జడ్పీ హాల్లో ప్రారంభమవుతుందని తెలిపారు.

ట్రెజరీ డీడీ ట్రాన్స్‌ఫర్

మామిళ్లగూడెం, ఆగస్టు 5: ఖమ్మం ట్రెజరీ ఉప సంచాలకుడు (డీడీ)వెంటపల్లి సత్యనారాయణను మహబూబాబాద్ జిల్లాకు బదిలీ చేస్తూ రాష్ట్ర ట్రెజరీ ఎండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ కేఎస్ఆర్‌సీ మూర్తి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా ఖమ్మం ఇన్‌చార్జిగా సత్యనారాయణనే కొనసాగించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

పేరు మార్పు

అయిలూరి వరలక్ష్మీ (పాత పేరు), భర్త : అయిలూరి లక్ష్మీనర్సిరెడ్డి, నివాసం : ఇ.నెం. 4-114, కుర్నవల్లి గ్రా॥, తల్లాడ మం॥, ఖమ్మం జిల్లా అను నేను నాపేరు ను **కామసాని వరలక్ష్మీ** (కొత్త పేరు) గా మార్చుకొనుచున్నాను.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచ